www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 27 అక్టోబర్ 2024
5
అన్నమయ్య



డిఇఒగా సుబ్రహ్మణ్యం బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లా విద్యాశాఖ అధికారిగా సుబ్రహ్మణ్యం శనివారం బాధ్యతలు చేపట్టారు. చిత్తూరు జిల్లా కార్వేటినగరం డైట్ కళాశాలలో సీనియర్ అధ్యాపకులుగా పనిచేస్తున్న సుబ్రహ్మణ్యం ఉద్యోగోన్నతిపై డిఇఒగా నియమితులయ్యారు. డిఇఒ కార్యాలయంలో బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పాఠశాలల్లో గుణాత్మక విద్య సాధన లక్ష్యంగా పనిచేస్తా మన్నారు. రాబోవు పదవ తరగతి పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించడం ద్వారా రాష్ట్ర స్థాయిలో అన్నమయ్య జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తెస్తామన్నారు. ఉపాధ్యాయులు కూడా సమయపాలన పాటిస్తూ గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా బోధన ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలన్నారు.



డిఇఒ సుబ్రహ్మణ్యం

పోలీసు ఆయుధాలపై అవగాహన అవసరం

- ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

పోలీసులు వినియోగించే ఆయుధాలు, సాధనాల పట్ల విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి ఉండాలని ఎస్‌పి వి.విద్యాసాగర్ నాయుడు అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా పోలీసు డాగ్‌లు, రాజా, జూలీ, మ్యాగీ, జాకీలు ఎస్‌పికి గౌరవవందనం చేసి పుష్పగుచ్ఛం అందించాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు తమ దైనందిన విధుల్లో వినియోగించే వివిధ రకాల ఆయుధాలు, పరికరాలు, సాధనాలను ప్రదర్శనలో ఉంచామని సుశిక్షితులైన సిబ్బందిచే సందర్శనకు విచ్చేసిన ప్రజలకు ఆయుధాల గురించి అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఏ సందర్భంలో ఎలాంటి ఆయుధాన్ని వినియోగిస్తారు, వాటి పనితీరు గురించి విద్యార్థులకు అత్యాధునిక పరికరాలు, సాంకేతిక పట్ల అవగాహన కల్పించి, విద్యార్థిని-విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు. 27వ తేదీ సాయంత్రం 5 గంటల వరకూ ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఓపెన్ హౌస్‌లో పోలీసు శాఖ కేసుల ఛేదనలో ఉపయోగించే సాంకేతికత, కమ్యూనికేషన్, బాంబ్ డిటెక్షన్, డిస్పోజల్, వివిధ ఆయుధాలు, వినియోగం, వేలి ముద్రల సేకరణ, బాడీవార్న్ కెమెరాలు, ట్రాఫిక్ పోలీసులు వినియోగించే బ్రీత్ ఎనలైజర్స్, సిగ్నల్స్, స్పీడ్ గన్, ఇతర పరికరాలు, నేర పరిశోధనలోను, బాంబులను గుర్తించడంలో పోలీసు డాగ్స్ పనితీరు, బాంబ్ డిస్పోజల్ పరికరాలు గురించి విద్యార్థులకు వివరించి, విద్యార్థుల్లో పోలీసుశాఖ పట్ల ఆసక్తి కలిగించారు. రాబోయే రోజుల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా గట్టి చర్యలు తీసుకుంటామని చెప్పారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు శాఖ వినియోగించే 303 తుపాకీ, 7.62 ఎంఎం సెల్ఫ్ లోడింగ్ రైఫిల్, 9 ఎంఎం పిస్టల్, కార్బన్, ఎకె 47, టియర్ గ్యాస్ గన్, లైట్ గేర్ ఎక్విప్మెంట్, బిపి జాకెట్, ఆయుధాల పని తీరును విద్యార్థులకు వివరించారు. అనంతరం, వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు ఆర్మ్డ్ రిజర్వు సిబ్బంది ఆయుధాల పనితీరును వివరించారు. జిల్లా పోలీసు శాఖలో కమ్యూనికేషన్ వ్యవస్థ చాలా క్రియాశీలకంగా పని చేస్తుందని ఏదైనా విషయాన్ని ఒకరి నుండి వేరొకరికి చేరవేయడానికి వీహెచ్‌ఎఫ్ సెట్ ద్వారా సమాచారాన్ని తెలుపుతారన్నారు. బందోబస్తు విధుల్లో ఏదైనా సమాచారాన్ని, ఆదేశాలను పోలీసు అధికారుల మరియు సిబ్బందికి అందరికి ఒక్కసారే తెలిపేందుకు, తెలుసుకొనేందుకు కమ్యూనికేషన్ వ్యవస్థ కీలకంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. నేర స్థలంలో సాక్ష్యాలను సేకరించేందుకు క్లూస్ టీం పని చేస్తుందని నేరం జరిగిన ప్రదేశంలో వేలిముద్రలు సేకరించేందుకు ఉపయోగించే పరికరాలు గురించి విద్యార్థులకు వివరించారు. వేలి ముద్రలు సేకరించడం ద్వారా కీలకమైన కేసులలో నేరస్తులను పట్టుకునేందుకు ఉపయోగ పడతాయన్నారు. ముఖ్యమైన, అతి ముఖ్యమైన వ్యక్తులు జిల్లాకు వచ్చినపుడు, బహిరంగ సభలు నిర్వహించినప్పుడు ఆయా ప్రదేశాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా బాంబు మరియు డాగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు చేపడతాయని కీలకమైన కేసుల్లో నేరస్తులను గుర్తించుటకు, బాంబు స్క్వాడ్ నిపుణులు వివరించారు. వాహనాలను రెగ్యులేట్ చేసేందుకు ట్రాఫిక్ పోలీసులు వినియోగించే బ్యాటన్ లైట్, బ్రీత్ ఎనలైజర్, స్పీడు గన్స్ పనితీరును, రహదారి భద్రతను సూచించే వివిధ సిగ్నల్స్ సింబల్స్ విద్యార్థులకు చూపి, సైబర్ నేరాల పట్ల అవగాహన, ఏమి సూచిస్తున్నదన్న విషయాన్ని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. కార్యక్రమంలో రాయచోటి డిఎస్‌పి ఎం.ఆర్.కృష్ణమోహన్, ఎఆర్ డిఎస్‌పి బి.చిన్నికృష్ణ, ఎస్‌బి సిఐలు బి.వి.సత్యనారాయణ, శంకరయ్య, చలపతి, పట్టణ, రూరల్ సిఐలు పి.చంద్రశేఖర్, వరప్రసాద్, ట్రాఫిక్ సిఐ విశ్వనాథ్‌రెడ్డి, ఆర్‌ఐ అడ్మిన్ వి.జె.రామకృష్ణ, ఎంటిఒ ఎం.పెద్దయ్య, పలువురు ఎస్‌ఐలు, ఆర్‌ఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.



ఆయుధాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసు సిబ్బంది

ఓపెన్ స్కూల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- రాష్ట్ర కో-ఆర్డినేటర్ అక్బర్ అలీ

ప్రజాశక్తి-రాయచోటి

సార్వత్రిక విద్యాపీఠం ఓపెన్ స్కూల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఓపెన్ స్కూల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ అక్బర్ అలీ పేర్కొన్నారు. ఓపెన్ స్కూల్ నిర్వహణపై అడ్మిషన్ల పెంపుదలపై రాయచోటి డైట్ కళాశాలలో రాయచోటి ప్రాంత ఎఐ కో-ఆర్డినేటర్లతో శనివారం సమీక్షించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పదవ తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాలకు ఈ నెల 31 వరకు అవకాశం ఉందని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు రెండు వేల అడ్మిషన్లు పూర్తయ్యాయని చెప్పారు. ఈ సంఖ్య మరింత పెంచేలా కృషి చేయాలని సూచించారు. జిల్లా కో-ఆర్డినేటర్ శ్రీనివాసరాజు మాట్లాడుతూ రూ.200 అపరాధరుసుంతో ఈ నెల 26 నుండి 29వ వరకు, రూ.500 అపరాధరుసుంతో ఈనెల 30, 31వ తేదీలలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పదవ తరగతిలో చేరడానికి 14 సంవత్సరాలు నిండిన వారు, ఇంటర్మీడియట్‌లో చేర దానికి పదవ తరగతి పాస్ అయ్యి 15 సంవత్సరాల నిండిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పేర్కొన్నారు. తదుపరి ప్రవేశాలకు తేదీని ఎట్టి పరిస్థితుల్లో పెంచడం జరగదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షామీర్‌బాషా, జాకీర్, కో-ఆర్డినేటర్లు మధుసూదన్, అంజి, హనుమంతరావు, రమణ, ప్రభాకర్, శ్రీనివాసులు, రాజగోపాల్, రాజశేఖర్ నాయుడు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న స్టేట్ కో-ఆర్డినేటర్ అక్బర్ అలీ

క్రీడాకారుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న కోచ్

- క్రీడాకారులను అసభ్యకరంగా దూషించిన వైనం
- రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్తూ మధ్యలోనే రైల్లో నుంచి దింపేసిన కోచ్
- రాష్ట్ర ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్పెక్టర్‌కు ప్రధానోపాధ్యాయుడు ఫిర్యాదు
- కోచ్‌పై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, సీనియర్ క్రీడాకారులు డిమాండ్

ప్రజాశక్తి-వాల్మీకిపురం

అండర్-17 బాస్కెట్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించాలని ఎంతో ఆశగా బయల్దేరారు ముగ్గురు క్రీడాకారులు. ఆ ఆశ వారికి మధ్యలోనే శాపమైంది. శిక్షణ ఇచ్చిన కోచే వారిపాలిట యముడయ్యాడు. క్రీడల్లో వీరు గెలిస్తే వాల్మీకిపురంకు పేరు వస్తుందని ఆ క్రీడాకారుల పట్ల దురుసుగా ప్రవర్ధించి.. నానా దుర్భాషలాడి రైల్లో నుంచి కిందకు దింపేయడంతో వారు చేసేదేమి లేక నిరాశతో ఏడ్చుకుంటూ తిరిగి వాల్మీకిపురంకు చేరుకున్నారు. అండర్-17కు ఎన్నికైన వాల్మీకిపురంకు చెందిన లలిత్ కుమార్, గిరిధర్, అరవింద్ రెండు రోజుల క్రితం చిత్తూరులో శిక్షణ పొంది, శుక్రవారం సాయంత్రం చిత్తూరు నుండి పశ్చిమ గోదావరి జిల్లా మార్టేరులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు బయల్దేరి వెళుతుండగా మార్గమధ్యంలో వాల్మీకిపురం పట్టణం తోటవీధికి చెందిన కోచ్, ముగ్గురు క్రీడాకారులను రైలు ఎక్కిన సమయం నుండి దుర్భాషలాడుతుండడమే కాకుండా వారి తల్లిదండ్రులను కూడా దుర్భాషలాడినట్లు తెలిపారు. క్రీడాకారులకు రైలులో రిజర్వేషన్ లేకపోవడంతో చెకింగ్ వచ్చిన టిసి జరిమానా కట్టమన్నాడని, అంతలోపే ఆ కోచ్ వచ్చి నానా బూతులు తిట్టి ఒకొక్కరిని ఒకొక్క రైల్వేస్టేషన్‌లో దింపేసినట్లు ఆరోపించారు. చేసేదేమి లేక క్రీడాకారులు రేణిగుంట, శ్రీకాళహస్తి, గూడూరు రైల్వే స్టేషన్ల నుంచి వారి తల్లి దండ్రులకు సమాచారం ఇవ్వడంతో క్రీడాకారుల తల్లిదండ్రులు వెళ్లి తమ పిల్లలను వాల్మీకిపురంకు పిల్చుకొని వచ్చారు. శనివారం ఈ విషయమై పివిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సావిత్రి, రాష్ట్ర ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్పెక్టర్‌కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. క్రీడాకారుల తల్లిదండ్రులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. క్రీడల్లో తమ పిల్లల భవిష్యత్తుతో ఆటలాడుకుంటున్న సంబంధిత కోచ్‌పై తగు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని క్రీడాకారుల తల్లిదండ్రులు, సీనియర్ క్రీడాకారులు డిమాండ్ చేస్తున్నారు.

ధర్నాను జయప్రదం చేయండి : ఎస్‌ఎఫ్‌ఐ



ధర్నా కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

విద్యారంగ సమస్యల పరిష్కారానికి మూడు రోజులపాటు తహశీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి సర్వేపల్లి నరసింహ అన్నారు. శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా విద్యార్థులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని వారి ఆకలి తీర్చాలని పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం మళ్లీ కొనసాగించాలని, పెండింగ్‌లో ఉన్న డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన డబ్బులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ.14 వేల కోట్లు వసతి దీవెన డబ్బులు విద్యా సంస్థలకు ఇంతవరకు రాలేదని వాపోయారు. దీని ద్వారా విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా యజమాన్యాలు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. స్థానిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 28 నుండి 30 వరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో రాయచోటి ఎస్‌ఎఫ్‌ఐ పట్టణ నాయకులు గురునాథ్, సతీష్, సాయి, సన్నీ, పవన్ కుమార్ నాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.



పల్లా శ్రీనివాస్‌తో రాజంపేట టిడిపి నేతలు


టిడిపి రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన రాజంపేట నేతలు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

కొంతకాలంగా రాజంపేట తెలుగుదేశం పార్టీలో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో టిడిపి లీగల్ సెల్ అధ్యక్షులు తరిగోపుల లక్ష్మీనారాయణ, గీతాంజలి విద్యా సంస్థల అధినేత సంభావు రమణ, పార్టీ రూరల్ మాజీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు నాయుడు, మాజీ అత్తిరాల దేవస్థానం అధ్యక్షులు బండారు బాలయ్య, క్లస్టర్ ఇన్‌ఛార్జి మిరియం జ్యోతితో పాటు పలువురు టిడిపి నేతలు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్‌ను శనివారం కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు రోజులుగా మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులను కలిసి రాజంపేట నియోజకవర్గ రాజకీయ స్థితిగతులపై చర్చించినట్లు తెలిపారు. రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా సుగవాసి బాలసుబ్రమణ్యం కొనసాగుతారని శ్రీనివాస్ యాదవ్ చెప్పారని పేర్కొన్నారు. ఇన్‌ఛార్జి మార్చే ఉద్దేశం లేదని, నియోజకవర్గంలోని అన్ని మండలాలలో పెద్ద ఎత్తున సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపట్టి విజయవంతం చేయాలని సూచించినట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఉద్దండం సుధాకర్, చల్ల సుధాకర్, నాగినేని నాగేశ్వర్ నాయుడు, తలిశెట్టి రమేష్, రాజశేఖర్, సిద్ధవటం రాంప్రసాద్, పార్లమెంట్ కార్యదర్శి సునీత, జనసేన నాయకులు రామా శ్రీనివాస్, అబ్బిగారి గోపాల్, దాశరధి ప్రసాద్, సాయి, కంటి శివ పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న 'ఆకేపాటి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్ : తన పార్టీ కార్యాలయం వద్ద ప్రతి రోజు పేదలకు అన్నదానం నిరంతరంగా కొనసాగిస్తున్న ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి మరోమారు తన మానవత్వాన్ని చాటుకున్నారు. మహారాష్ట్రకు చెందిన రామ్‌సింగ్ ప్రమాదవశాత్తు రైలు కింద పడి మరణించడంతో శనివారం ఆకేపాటి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వారి బంధువులను పరామర్శించి పంచనామా అనంతరం భౌతికకాయాన్ని తమ స్వగ్రామానికి తరలించేందుకు రూ.30 వేలు ఆర్థిక సాయం అందజేశారు. పేదలైన రామ్‌సింగ్ బంధువులు ఆకేపాటి దాతృత్వానికి పరవశులై కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆయన వెంట పాపినేని విశ్వనాథ్‌రెడ్డి, నవీన్‌గుప్తా, దాసరి పెంచలయ్య, దండు గోపి, అమర, చికెన్ శ్రీను, వెంకట రాజంపేట శేఖర్, పెంచల్ రెడ్డి, ఎన్టీఆర్ కాలనీ హరి పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి

లాటరీ పద్ధతిలో స్టాళ్లు కేటాయింపు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్ : మదనపల్లె రైతుబజార్‌ను త్వరలో పునఃప్రారంభించ నున్నట్లు జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ శాఖాధికారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతు బజార్‌లో 30 స్టాల్స్ ఉండగా 22 స్టాల్స్ రైతులకు ఉచితంగా కేటాయిస్తామన్నారు. అద్దె ప్రాతిపదికన 8 స్టాల్స్‌కు గానూ ఒక్కొక్క స్టాల్‌కు రూ.30 వేలు డిపాజిట్, నెలకు రూ.4 వేలు అద్దె చెల్లించేలా జిల్లా సంయుక్త కలెక్టర్ నిర్ణయించారు. స్టాల్స్ కావాల్సిన వారు 29వ తేదీ మంగళవారంలోపు జెసి, జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారి వారి పేరు మీద రూ.30 వేలు డిడితీసి సంబంధిత అధికారులకు చెల్లించి మంగళవారం ఉదయం 11 గంటలకు రైతు బజార్‌లో నిర్వహించే లాటరీ పద్ధతిలో పాల్గొనాలని కోరారు. లాటరీలో విజేతకు స్టాల్‌ను కేటాయిస్తామని, రానివారికి డిడిని వెనక్కి ఇస్తామన్నారు.

నియోజకవర్గ వెనుకబాటుకు వైసిపినే కారణం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

నియోజకవర్గం వెనుకబాటుకు వైసిపి మాజీ ఎమ్మెల్యే, నాయకుల నిర్వాకమే కారణమని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా విమర్శించారు. శనివారం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద నియోజకవర్గ పరిశీలకులు గాజుల శివరాం ప్రతాప్ ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభ్యత్వ నమోదులో నియోజకవర్గాన్ని ముందు వరుసలో నిలపాలని పిలుపునిచ్చారు. రూ.వందతో సభ్యత్వం తీసుకున్న కార్యకర్తకి రూ.ఐదు లక్షల బీమా వర్తిస్తుందన్నారు. 9 మంది నాయకులు జీవితకాల సభ్యత్వాన్ని తీసుకోకున్నారు. కార్యక్రమంలో నాయకులు ఆర్.జె.వెంకటేష్, పచ్చిపాల రామకృష్ణ ఆచారి, రామ్మూర్తి నాయుడు, ఎస్.ఎ.మస్తాన్, బొమ్మిశెట్టి పురుషోత్తం, ముసలికుంట నాగయ్య, శ్రీనివాసులు నాయుడు, విజయ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

ఔషధ దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి-పీలేరు : పీలేరు పట్టణంలోని ఔషధ దుకాణాల్లో డ్రగ్ ఇన్‌స్పెక్టర్, పోలీసులు సంయుక్త తనిఖీలు చేపట్టారు. నాలుగు రోజుల క్రితం స్థానికంగా ఇద్దరు విద్యార్థులు గంజాయి సేవించిన మత్తులో రైలు కింద పడి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. చలించిన జిల్లా స్థాయి ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలకు ఆదేశాలు జారిచేశారు. పీలేరు పోలీసులు పట్టణంలోని అన్ని విద్యాసంస్థల్లో విద్యార్థులకు గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగంతో సంభవించే దుష్ఫలితాలపై వారికి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ జాగృతి పరుస్తున్నారు. అదే క్రమంలో శుక్రవారం మదనపల్లి డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కేశవరెడ్డి, పీలేరు అర్బన్ సిఐ యుగంధర్, ఎస్‌ఐ బాలకృష్ణ, సిబ్బంది పట్టణంలోని మెడికల్ షాపుల్లో నిషేధిత మందులపై తనిఖీలు చేపట్టారు. కార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



మెడికల్ షాపులో తనిఖీలు చేస్తున్న అధికారులు



టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకుంటున్న జగన్‌మోహన్‌రాజు

టిడిపి శాశ్వత కుటుంబ సభ్యుడిగా 'చమర్తి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాజంపేట పార్లమెంట్ క్యాంప్ కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్‌రాజు శాశ్వత కుటుంబ సభ్యుడిగా సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాశ్వత సభ్యునిగా సభ్యత్వం పొందడం ఆనందంగా ఉందని, ప్రతి కార్యకర్త సభ్యత్వం తీసుకొని టిడిపి కుటుంబ సభ్యుడిగా చేరాలని కోరారు. సభ్యునిగా చేరిన ప్రతి ఒక్కరికి టిడిపి కుటుంబ పెద్దగా నారా చంద్రబాబు నాయుడు అండగా ఉంటారని, వారితోపాటు వారి కుటుంబ సభ్యులకు కూడా భరోసా లభిస్తుందని పేర్కొన్నారు. కార్యకర్తలకు అండగా నిలుస్తున్న పార్టీలో సభ్యులుగా చేరడం గొప్ప అవకాశం అని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగ పరచుకోవాలని కోరారు. ఆయనతో పాటు టిడిపి నేతలు డిఆర్ఎల్ మణి, సుబ్రహ్మణ్యం నాయుడు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ తదితరులు సాధారణ సభ్యత్వం తీసుకున్నారు.

ప్రజలకు పారదర్శకంగా సేవలందించండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా విఆర్ఒలకు సూచించారు. మదనపల్లె అర్బన్, రూరల్‌కు సంబంధించిన విఆర్ఒలు శనివారం వారివారి స్థానాల్లో బాధ్యతలు చేపట్టారు. కోళ్లబైలు-1 విఆర్ఒగా జి.శివ శంకర్, పొన్నూటి పాళ్యంకు కె.శేఖర్, పెంచుపాడుకు కె.ఎం.శ్రీనివాసులురెడ్డి, అంకిశెట్టిపల్లెకు ఆర్.సంధ్యారాణి, బొమ్మనచెరువుకు ఆర్.సౌజన్య, కొత్తపల్లికి టి.చంద్రయ్య, బి.కె.పల్లి చౌడేశ్వరి నగర్‌కు ఎం.అశ్విని విఆర్ఒలుగా బాధ్యతలు చేపట్టారు. వారందరూ స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్వగృహం నందు మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యేని కలుసుకుని శాలువ, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. రెవెన్యూ వ్యవస్థకు, పాలక ప్రభుత్వానికి గౌరవం పెంచేలా అవినీతి రహితంగా నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలతో స్నేహపూర్వక వాతావరణంలో పనులు పూర్తి చేసి మంచి పేరు తీసుకురావాలనితెలియజేశారు.

నేడు మంత్రి 'మండిపల్లి' జిల్లాకు రాక

ప్రజాశక్తి - రాయచోటి

రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆదివారం రాయచోటికి రానున్నారు. ఉదయం 11:30 గంటలకు హైదరాబాద్ నుంచి విమానంలో బయలుదేరి మధ్యాహ్నం 12:40 గంటలకు కడపకు చేరుకుంటారు. కడప పట్టణంలోని ఉమేష్ చంద్ర కల్యాణ మండపంలో కడప ప్రయివేట్, అన్ ఎయిడెడ్ స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2:30 గంటలకు పట్టణంలోని టి.సుండుపల్లి రోడ్డులో ఉన్న అఫ్జల్ ఫంక్షన్ హాల్‌లో తమ అభిమాని వివాహ వేడుకలలో పాల్గొంటారు. సాయంత్రం 3 గంటలకు రాయచోటి ఆర్‌టిసి బస్టాండ్‌లో ఎనిమిది నూతన బస్సులను ప్రారంభిస్తారు. సాయంత్రం 3:30 గంటలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నేతాజీ స్కూల్, రాయచోటిలో 68వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అన్నమయ్య జిల్లా, అండర్-17 బాల, బాలికల రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 5:00 గంటలకు లక్కిరెడ్డిపల్లి మండలం, చౌటపల్లిలో గురుస్వామి వెంకటేశ్వర అంగప్రదక్షిణ కార్యక్రమానికి హాజరవుతారు. సాయంత్రం 6:00 గంటలకు సంబేపల్లి మండలం, రౌతుకుంటలో జరిగే టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొంటారు.

యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-పీలేరు

మండల యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవమైనట్లు యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎస్.శివారెడ్డి తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ యుటిఎఫ్ ఆవిర్భవించి 50 ఏళ్లు పూర్తి చేసుకుని ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించడంతో పాటు విద్యారంగ అభివృద్ధికి ఎనలేని సేవ చేసిందన్నారు. పోరాట, ఉద్యమాలతో పనిచేస్తూ రాష్ట్రంలో లక్షకుపైగా సభ్యత్వంతో మేటి సంఘంగా ఉందని చెప్పారు. అనంతరం యుటిఎఫ్ కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. పీలేరు యుటిఎఫ్ మండల అధ్యక్షులుగా జి.సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా ఎస్.వేణుగోపాల్ కుమార్ రాజా, గౌరవ అధ్యక్షులుగా అంజిరెడ్డి, సహాధ్యక్షులుగా మస్తాన్, నాగరత్నమ్మ, జిల్లా కార్యదర్శులుగా ఎస్.శివారెడ్డి, అక్రం బాష, అలివేలు, విశ్వనాథరెడ్డి, నర్సిం బేగం, రమణయ్య, సుధాకర్, మండల కౌన్సిలర్‌గా కె.విజయ్ కుమార్, సిద్ధప్ప, గోపాల్‌రెడ్డి, భాస్కర్, సుధాకర్, మునిరెడ్డి, సుబ్రమణ్యం, రహంతుల్లా, రమణయ్య, సుబ్రమణ్యం, హరినాథ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జాబీర్‌బాష, ఆర్థిక కార్యదర్శి చంద్రశేఖర్, తిరుపతి జిల్లా రాష్ట్ర కార్యదర్శి సదాశివారెడ్డి, నాయకులు అక్రం బాష, ఈశ్వర మహేంద్ర, రాధాకృష్ణ, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.



అధ్యక్షులు సుధాకర్



ప్రధాన కార్యదర్శి రాజా

మొక్కుబడే! ప్రజా'దృష్టి'

జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం మొక్కుబడిని తలపించింది. జిల్లాలోని 10 మంది ఎమ్మెల్యేల్లో ఇద్దరు, ఇద్దరు ఎంపీలు, ఇద్దరు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులు, మంత్రి, జిల్లా రెగ్యులర్ కలెక్టర్ లేకుండానే మూడు గంటల వ్యవధిలో ఆరు నుంచి ఎనిమిది విభాగాల చర్చతో ముగించారు. 2024-25 ఖరీఫ్ సీజన్ గల్లంతైంది. రబీ సీజన్‌పైనే అందరి ఆశలు నెలకొన్న నేపథ్యంలో లోతైన చర్చ జరగాల్సిన అవసరం ఉంది. పంటల సాగుకు అవసరమైన విత్తన సబ్సిడీ దగ్గర నుంచి పురుగు మందులు, ఎరువులు, సాగునీరు వంటి అంశాలపై లోతుగా చర్చించాల్సి ఉంది. మొస్తరుగానే చర్చించినప్పటికీ జిల్లా బాధ్య కలెక్టర్, ఇన్‌ఛార్జి మంత్రులు, మంత్రి లేకపోవడం అస్పష్టంగానే ముగిసింది. ఇద్దరు మినహా ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, పలువురు జడ్‌పిటిసిలు, ఎంపిపిలు గైర్హాజరయ్యారు. పంచాయతీ రాజ్ వ్యవస్థకు బలీయ చిహ్నమైన స్థానిక సంస్థలను తీర్చిదిద్దాల్సిన నాయకత్వం నీరసపరచడం ఆందోళన కలిగిస్తోంది. కేబినెట్ మీటింగ్ నేపథ్యంలో ఇన్‌ఛార్జి మంత్రులు, మంత్రి గైర్హాజరు కావడం సబబే. ఎమ్మెల్యేలు, ఎంపీలకు గైర్హాజరుకు సరైన కారణాలు లేవని చెప్పవచ్చు. వీరికి వ్యాపారాలే పరమావధిగా మారినట్లు తెలుస్తోంది. ప్రజాస్వామ్యంలో ఇటువంటి ధోరణులు ప్రబలడం ఆందోళనకరం. ఎగువ సభలకు చెందిన సభ్యులు దిగువ సభలకు హాజరై ప్రజాస్వామిక పద్ధతులు నేర్పించడం, ప్రజల సమస్యల పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరం. ఇటువంటి అనుభవం శాసనసభల్లో చట్టాలు చేయడానికి ఎంతోగానో ఉపకరిస్తాయని చెప్పవచ్చు. ఇటువంటి అవకాశాలను విస్మరించి సొంత ప్రయోజనాలకు తాకట్టు పెట్టడం ఆందోళనకరం. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీల నిర్వాకాల కారణంగా కార్మికులు శ్రమదోపిడీకి గురవుతున్నారని, దీనిపై కలెక్టర్ అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేసి కార్మికుల రూ.14 వేల వేతనంలో రూ.ఐదు వేలు దోచుకోవడమేమిటని నిలదీశారు. సమాజం ఎలా పురోగమిస్తుందో ఆలోచించాలని ఇన్‌ఛార్జి కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. దోపిడీ విధానాల కారణంగా సమాజంలో అశాంతి నెలకొనే ప్రమాదం పొంచి ఉందని, తిరోగామిక విధానాలను సమీక్షించుకోవాల్సిన అవసరం ఉరుముతోందని చర్చకు తెరతీయడం హర్షణీయం. సామాన్యులకు సంబంధించిన అంశాలపై చర్చ చేయాల్సిన సమయంలో జిల్లా రాజకీయ నాయకత్వం అందుబాటులో లేకపోవడం విస్మయాన్ని కలిగించింది. వైసిపి హయాంలో కొప్పర్తి పారిశ్రామికవాడకు కేటాయించిన ఎంఎస్‌ఎంఇ టెక్నాలజీ పార్కును మంగళగిరికి తరలిస్తూ జీవోను విడుదల చేయడం ఆందోళనకరం. దేశంలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమ నుంచి ఇతర ప్రాంతాలకు తరలించడం జుగుప్సాకరం. రాష్ట్రంలోని కూటమి సర్కారుకు ఎంఎస్‌ఎంఇ టెక్నాలజీ పార్కు అత్యవసరమైతే కేంద్రప్రభుత్వం నుంచి తెచ్చుకోవాలి గానీ, ఇక్కడి నుంచి తరలించుకోవడం దిగ్భ్రాంతిని కలిగించింది. వికృత క్రీడలతో రాజకీయంగా నష్టపోవడమే తప్పా, ఒరిగిందేమీ ఉండదని గ్రహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పవచ్చు.

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి



తాగునీటి బోరు ప్రారంభిస్తున్న లక్ష్మీప్రసాద్‌రెడ్డి

తాగునీటి సమస్య లేకుండా చూస్తాం

ప్రజాశక్తి-గాలివీడు

ప్రతి గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరిస్తామని టిడిపి యువనాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం వ్యవసాయ కార్యాలయం ఎదురుగా రింగ్ బోరును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి చేతుల మీదుగా నియోజకవర్గంలో ఇప్పటి వరకు 120 బోర్లు వేశామని చెప్పారు. గాలివీడు మండలంలో వడిసెలవంకపల్లి, గోరాన్ చెరువు గ్రామాలు ఎక్కడ నీటి సమస్య ఉంటే అక్కడ బోరు వేసి మోటార్ బిగించి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మహమ్మద్ రియాజ్, మాజీ ఎంపిటిసి రెడ్డిప్రసాద్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాసరాజు, ఆనంద్, కెడెం లక్ష్మయ్య, మల్ రెడ్డి, కొండిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, చిన్నయ్య, హేమకుమార్ రెడ్డి టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సిసి రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎంపిడిఒ

సిసి రోడ్డు పనులు తనిఖీ చేసిన ఎంపిడిఒ

ప్రజాశక్తి-గాలివీడు

అరవీడు పంచాయతీ కస్పా దళితవాడలో రూ.6లక్షల వ్యయంతో నిర్మాణంలో ఉన్న సిసి రోడ్డును శనివారం ఎంపిడిఒ జోహార్‌బాబు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కాంట్రాక్టర్ తో మాట్లాడుతూ ఎస్టిమేషన్‌లో అధికారులు ఇచ్చిన క్వాలిటీ ప్రకారమే పనులు చేయించాలని, అలసత్వం వహించకుండా సకాలంలో పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఎంపిడిఒ వెంట ఎపిఒ.హరిప్రసాద్, పిఆర్‌జెఇ రాజశేఖర్. టెక్నికల్ అసిస్టెంట్ అమర్నాథ్ రెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన 'గురుకుల' విద్యార్థిని

ప్రజాశక్తి-నందలూరు

మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని జి.ప్రమీల లెవెల్ సైన్స్ ఎగ్జిబిషన్‌లో ప్రతిభ చాటి జోనల్ స్థాయికి ఎంపికైందని పాఠశాల ప్రిన్సిపల్ హైమావతి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆమె మాట్లాడుతూ కడప నగరంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఈనెల 25వ తేదీన నిర్వహించిన లెవెల్ సైన్స్ ఎగ్జిబిషన్‌లో ఉమ్మడి కడప జిల్లాల నుంచి 169 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. అందులో 16 మందిని ఎంపిక చేశారని అన్నారు. తమ పాఠశాల విద్యార్థి ప్రమీల ద్వితీయ స్థానంలో నిలిచి కర్నూలు జిల్లాలో జరగబోవు జోనల్ లెవెల్ ఎగ్జిబిషన్ పాల్గొంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ చాటిన ప్రమీలను ఎంఇఒ-2 అనంతకృష్ణ, ఉపాధ్యాయులు అభినందించారు.

కలికిరిలో ఎల్ఇడి వెలుగులు

ప్రజాశక్తి-కలికిరి : కలికిరి మేజర్ పంచాయతీ పరిధిలో ఇఒ అశోక్ ఆధ్వర్యంలో నూతన ఎల్ఇడి దీపాలను పంచాయతీ సిబ్బంది ఏర్పాటు చేశారు. గత కొద్దిరోజులుగా పట్టణంలో విద్యుత్ దీపాలు సరిగ్గా వెలగక పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడు తున్నారు. నూతన ఇఒగా బాధ్యతలు చేపట్టిన అశోక్ పట ్టణంలో మౌలిక వస తులు కల్పనే లక్ష్యంగా పనిచేస్తూ పట్టణమంతా 200 ఎల్ఇడి దీపాలను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేజర్ పంచాయతీ ప్రజలం దరికీ మౌలిక వసతులు కల్పిస్తూ తాగునీటి సౌకర్యం, పారిశు ధ్యం, మురుగునీటి కాలువల శుభ్రతపై దృష్టి సారించినట్లు తెలిపారు. కలికిరిని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

16న గనుల భద్రత వారోత్సవాలు

ప్రజాశక్తి-పుల్లంపేట

ఓబులవారిపల్లి మండల పరిధిలోని ఎపిఎండిసి గనుల 39వ భద్రత వారోత్సవాల సందర్భంగా ఎపిఎండిసి సిపిఒ టి.సుదర్శన్‌రెడ్డి, వి. సత్యనారాయణ, కృష్ణారెడ్డి గనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఒ మాట్లాడుతూ నవంబర్ 16వ తేదీన విజయవాడలో నిర్వహించే గనుల భద్రత వారోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. ప్రతి సంవత్సరం తెలుగు రాష్ట్రాలలో గనుల భద్రత వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎపిఎండిసిలో జరుగుతున్న పనులు పరిశీలించి తగు సూచనలు సలహాలు అందించారు. కార్యక్రమంలో నిర్వహించిన పోటీలలో పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంబిపి ప్రాజెక్ట్ మేనేజర్ కిషన్ పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు చేపట్టాలి

ప్రజాశక్తి-పీలేరు : పీలేరు పట్టణంలో పారిశుధ్య పనులను విస్తృతస్థాయిలో చేపట్టాలని సర్పంచ్ డాక్టర్ షేక్ హబీబ్ బాషా తెలిపారు. శనివారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ మేస్త్రీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు మురుగు నీటి కాలువల్లో మట్టి, చెత్త, చెదారం పేరుకుపోయాయని, ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. 20 రోజులుగా కొన్ని ప్రాంతాల్లో కాలువల పరిస్థితి చాలా అధ్వానంగా ఉండిపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. త్వరితగతిన పారిశుధ్య కార్య క్రమాలు చేపట్టాలన్నారు. పట్టణంలో దోమల బెడద కూడా ఎక్కువైందని, ఫలితంగా ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందని స్థానికంగా ప్రజల్లో సర్వత్రా ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ నౌషాద్, వార్డు సభ్యులు రమణ, విక్టరీ వెంకటరమణారెడ్డి, సాంబశివా రెడ్డి, సచిన్, కాలేషా, పరమేష్ పాల్గొన్నారు.

టిఎన్‌టియుసి ఆర్‌టిసి డిపో కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-పీలేరు : పీలేరు ఆర్‌టిసి డిపో టిఎన్‌టియుసి కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగిందని టిడిపి మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక ఆర్‌టిసి డిపో కార్యాలయంలో జరిగిన టిఎన్‌టియుసి డిపో కమిటీ అధ్యక్షులుగా ఎన్ఎం వలీ, డిపో కార్యదర్శిగా డి. సురేంద్ర, ట్రెజరర్‌గా రఘుపతినాయుడు, గౌరవాధ్యక్షులుగా ఎన్. అమరనాథరెడ్డి, డిపో చైర్మన్‌గా బి. అనంద్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కె. రాజగోపాల్ రెడ్డి, నాయుడు, సభ్యులును ఏక గ్రీవంగా ఎన్ను కున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రెడ్డెప్పరెడ్డి, రామ్మూర్తి, లడ్డూ జాఫర్ పాల్గొన్నారు.

'అటెండెన్స్ యాప్'ను తయారు చేసిన 'మిట్స్' విద్యార్థి

ప్రజాశక్తి-మదనపల్లి


మదనపల్లె సమీపంలో గల మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో బి.టెక్ రెండవ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ చదువుతున్న మహమ్మద్ ఉమర్ ఆటోమేటెడ్ హాజరు(అటెండెన్స్) వెబ్‌సైట్, డెస్క్‌టాప్ యాప్‌ను డిజైన్ చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. కళాశాలలోని విద్యార్థుల హాజరును లెక్కించుటకు ఈ వెబ్‌సైట్, డెస్క్‌టాప్ యాప్ ను తయారు చేసినట్లు పేర్కొన్నారు. ముందుగా కళాశాలలో హాజరు నమో దుకు వాడే మిట్స్ జెమ్స్‌కు ఈ విద్యార్థి తయారుచేసిన వెబ్‌సైట్‌ను అనుసంధానం చేశారని, ఈ ఆటోమేటెడ్ అటెండెన్స్ కాలిక్యులేటర్‌ను హాజరును తనిఖీ చేసే ప్రక్రి యను సులభతరం చేస్తుం దని అన్నారు. కళాశాల వెబ్‌సైట్‌ను మాన్యువల్‌గా లెక్కించడం కష్టమని, ఈ వెబ్‌సైట్ ద్వారా సులభతరం చేసాడని తెలిపారు. విద్యార్థుల రిజిస్ట్రేషన్ నంబర్, పాస్‌వర్డ్‌ను నమోదు చేయడం ద్వారా కేవలం 30 సెకన్లలో విద్యార్థుల హాజరు శాతాన్ని వైబ్‌సైట్‌లో చూపిస్తుందని పేర్కొన్నారు.

పేదోడి సొంతింటి'కల'గానే..!

- భారంగా గృహ నిర్మాణ సామగ్రి ధరలు
- రెండు గదులు, హాలు ఇంటి నిర్మాణానికి రూ.20 లక్షల పైనే
- హడలిపోతున్న సామాన్య ప్రజలు

ప్రజాశక్తి-పుల్లంపేట

సామాన్య పేద మధ్యతరగతి ప్రజల సొంతింటి కల కలగానే మారిపోయింది. పెరిగిన గృహ నిర్మాణ సామగ్రి ధరలతో సామాన్యులు ఇల్లు కట్టాలంటేనే హడలిపోయే పరిస్థితి నెలకొంది. నలుగురు సభ్యులు ఉన్న కుటుంబం రెండు పడక గదులు, హాలు, వంటగది ఉన్న ఇంటి నిర్మాణం చేయాలంటే రూ.20 లక్షలు పైనే ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఇంటి నిర్మాణం వైపు ఆలోచించాలంటేనే సామాన్య ప్రజానీకం వణికిపోతున్నారు. పుల్లంపేట మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఇళ్లులేని వారికి ప్రభుత్వం ఇంటి స్థలాలు ఇచ్చినప్పటికీ లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం చేసేందుకు ముందుకు రాకపోవడానికి ప్రధాన కారణం నిర్మాణ వ్యయమేనని చెబుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో టన్ను ఐరన్ ధర రూ.70వేలు, ట్రాక్టర్ ఇసుక రూ.5వేలు, 2వేల ఇటుకల ట్రాక్టర్ ధర రూ.20వేలు పలుకుందని పేర్కొన్నారు. సిమెంట్ బస్తా 400 చేరింది. ఇల్లు నిర్మించడానికి తాపీ పని వారు రోజు కూలి వెయ్యి రూపాయలు చేరింది. ఇవి కాకుండా గుమ్మాలు, కిటికీలు, విద్యుత్ సామగ్రి ఇతర ఖర్చులు విపరీతంగా పెరిగాయని అంటున్నారు. దీంతో ఇల్లు కట్టాలంటే వెనుకాడే పరిస్థితి నెలకొందని సామన్య ప్రజలు పేర్కొంటున్నారు. ఇంటి నిర్మాణాలకు ప్రభుత్వం ఇచ్చే సాయం ఏమాత్రం సరిపోదని, ఇంటి నిర్మాణానికి పూనుకుంటే అప్పుల పాలయ్యే పరిస్థితి ఏర్పడుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కష్టపడి ఇంటి నిర్మాణం చేపట్టినా తిరిగి అప్పులను తీర్చేందుకు అమ్ముకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ



నిర్మాణంలో ఉన్న గృహాలు

తాయని అంటున్నారు. ఇంటి నిర్మాణానికి బ్యాంకులు హౌసింగ్ లోన్లు ఇస్తున్నా..అదనపు ఫీజుల రూపంలో 25 వేలకు పైగా ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉంటుంది. వ్యవసాయ పనులు చేసుకునే సామాన్య ప్రజానీకం ప్రతినెల బ్యాంకులకు ఇఎంఐలు కట్టడం కష్టతరమైన పని కావడంతో సామాన్యులు భయపడుతున్నారు. భూముల ధరలు పెరిగిపోవడంతో సామాన్యులు సెంటు భూమి కొనలేని పరిస్థితి ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వం ఖాళీ జాగా ఇచ్చినా కూడా ఇంటిని నిర్మించుకునే స్తోమత లేదని సామన్య ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలామంది ఇప్పటికే ఉన్న చిన్నపాటి ఇంటిలోనే కాలం గడుపుతుండగా, అద్దె ఇంట్లో ఉండేవారు అదే రీతిలో ఉండి పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. పేదోడి సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వమే ఇంటి నిర్మాణాలు చేపట్టి ఇవ్వాలని లేకుంటే పేదవారి సొంతింటికల కలగానే మిగిపోతుందని పేర్కొంటున్నారు.

నిబంధనల మేరకే టపాసులు విక్రయించాలి



టపాసుల దుకాణదారులకు సూచనలిస్తున్న తహశీల్దార్ ధనుంజయులు

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

మండలంలో టపాసాల విక్రయ స్థలాన్ని శనివారం స్థానిక తహశీల్దార్ ధనుంజయులు, ఎస్ఐ తిప్పే స్వామి, అగ్నిమాపక శాఖ ఎఎస్ఐ బాబయ్య, విధ్యుత్ శాఖ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ టపాసుల విక్రయ దుకాణాలు ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనల మేరకు నిర్వహిం చాలని అన్నారు. దుకాణాల వద్ద అగ్ని ప్రమాదాలు సంభవించకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలన్నారు. మండ లంలో రమేష్ బాబు, అమరేష్ బాబు లు మాత్రమే టపాసు విక్రయ దుకాణాల నిర్వహణ లైసెన్సుల కొరకు దరఖా స్తులను చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా దుకాణాలను నిర్వహించడానికి దుకాణ దారులు చర్యలు చేపడితేనే టపాకాల విక్రయాలకు లైసెన్సులను పున రుద్ధరిస్తామని తెలిపారు. ప్రస్తుతం దుకాణాలు ఏర్పాటు చేయడానికి పరిశీలించిన స్థలం అనువుగా ఉందని పేర్కొన్నారు. దుకాణాల వద్ద నీరు అందుబాటులో ఉండాలన్నారు. టపాసుల వినియోగంపై జాగ్రత్తలతో కూడిన సూచిక బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. టపాసులను అధిక ధరలకు విక్ర యించవద్దని, సామాన్య ప్రజలు కూడా సంతోషంగా పండుగను జరుపు కునేలా ధరలు అందుబాటులో ఉండాలని సూచించారు. మండలంలో ప్రజలు దీపావళి పండుగను సంతోషంగా, జాగ్రత్తగా జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ గోపీనాథ్, రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ అనంతలక్ష్మి, హెడ్ కానిస్టేబుల్ చక్రవర్తి, సర్వేయర్ నాగరాజు, విఆర్ఒ నాగేశ్వరరావు, వాయల్పాడు అగ్నిమాపక శాఖ ఫైర్ మాన్ షేక్ ఇమ్రాన్‌బాషా పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు వత్తలూరు విద్యార్థులు

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వత్తలూరులో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ అండర్-17 రగ్బీ పోటీలలో పాల్గొననున్నట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొమ్మ పార్థసారథి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాస్థాయిలో నిర్వహించిన రగ్బీ పోటీలలో బాలికల విభాగంలో జి.మణిమాల, బాలుర విభాగంలో పి.సుబ్రహ్మణ్యం అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి బాలికల రగ్బీ పోటీల్లో కాకినాడలో జరుగుతాయని తెలిపారు. గుంటూరులో అండర్-17 బాలురు రాష్ట్రస్థాయి రబ్బీ పోటీల్లో రగ్బీ పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని పేర్కొన్నారు. తమ పాఠశాల నుంచి రాష్ట్ర స్థాయికి క్రీడాకారులు ఎంపిక హర్షణీయమని అన్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులను ప్రధాన ఉపాధ్యాయుడు రంగరాజు వెంకట సుబ్బ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

రగ్బీ జిల్లా జట్టు ఎంపికలకు అనూహ్య స్పందన

నందలూరు: మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో శనివారం నిర్వహించిన రగ్బీ జిల్లా జట్టు ఎంపికలకు అనూహ్యస్పందన వచ్చినట్లు ఎంఇఒ-2 అనంత కృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ హైమావతి మాట్లాడుతూ ఉభయ జిల్లాల నుంచి అండర్ 14



రాష్ట్ర స్థాయికి ఎంపికైన రగ్బీ క్రీడాకారులు

అండర్ 17 రగ్బీ క్రీడ ఎంపికలో బాల, బాలికలు సుమారు 120 మంది క్రీడాకారులుపాల్గొన్నారని అన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా జట్టుకుఅండర్ 14 బాలురు 12 మంది,అండర్ 14 బాలికలు 12 మంది,అండర్ 17 బాలురు 12 మంది, అండర్ 17 బాలికలు 12 మంది మొత్తం 48 మంది ఎంపిక అయినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, రగ్బీ ఆర్గనై జర్ పోలంకి గణేష్‌బాబు, కడప జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.ప్రవీణ కిరణ్, ఎస్‌జిఎఫ్ సెక్రటరీ బి.అరుణ కుమారి, ఫిజికల్ డైరెక్టర్ రాయుడు, షాహిన్,సుబ్రహ్మణ్యం, రమేష్, ఓబయ్య, పీడీ నాగమణి పాల్గొన్నారు

డ్రగ్స్ రహిత సమాజానికి సహకరించండి : సిఐ

ప్రజాశక్తి-కలికిరి

డ్రగ్స్ రహిత సమాజానికి విద్యార్థులు సహకరించాలని సిఐ రెడ్డిశేఖర్‌రెడ్డి కోరారు. అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా శనివారం సీకాం కాలేజ్‌ని సిఐ పరిశీలించారు. గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాల గురించి, వాటిని వాడటం వల్లలో ఉన్న దుష్పరిణామాలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాల, సిద్ధార్థ స్కూల్ విద్యార్థులను పోలీసుస్టేషన్ పిలిపించి ఆయన పోలీస్ స్టేషన్‌లో ఉన్న కమ్యూనికేషన్స్, లాకప్, పిస్టల్ గురించి వివరించారు. అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ కళాశాల పాఠశాల ఆవరణంలో డ్రగ్స్ నిషేధంపై అవగాహన ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎఎస్ఐ మధుసూదనాచారి, హెడ్ కానిస్టే బుల్ కొండయ్య, మనోహర్ పోలీస్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

గుర్రంకొండ : భారత ప్రభుత్వం క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర కడప శాఖ ఆదేశాల మేరకు రీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక గుర్రంకొండ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రీడ్ సేవా సంస్థ, ప్రధాన కార్య దర్శి ఐలా ఈశ్వరయ్య మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసైన విద్యార్థులు, యువత చదువును నిర్లక్ష్యం చేస్తూ తమ భవిష్యత్తును చీకట్లో నెట్టుకుం టున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాల ప్రభావంతో అనారోగ్య సమస్యలు, మానసిక సమస్యలు ఏర్పడతాయని అన్నారు. వ్యక్తిత్వ వికాసంలో మార్పులు రావడం వల్ల వారి జీవితాలను చేజేతులారా నాశనం చేసు కుంటున్నారని హెచ్చరించారు. యువత మాదకద్రవ్యాలకు అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. మత్తుకు బానిసలు అయితే అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి నేరచరితులు అవుతారని తెలిపారు. కార్యక్రమంలో ఎఎస్ఐ మోసెస్, ప్రిన్సి పల్ నాయిని అమరేంద్ర, కో-ఆర్డినేటర్ వెంకటరమణ, జూటూరు విజయకుమార్, స్వచ్ఛంద సేవా ప్రతినిధులు మాలకొండయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.


రహదారి భద్రతపై అవగాహన

ప్రజాశక్తి - రాయచోటిటౌన్

స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రహదారి భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయచోటి ట్రాఫిక్ ఎస్ఐ ఎస్. విశ్వనాథన్ రెడ్డి హాజరై అవగాహన కల్పించారు. రహదారి భద్రతలో నియమాలను పాటించడం వల్ల ప్రమాదాలను తగ్గించవచ్చని ఆయన తెలిపారు. రహదారిపై బాధ్యతతో వ్యవహరించడం మన ప్రాణాలను రక్షించడమే కాకుండా, ఇతరులను కూడా కాపాడవచ్చన్నారు. ప్రిన్సిపల్ పి. శివశంకర్ రహదారి భద్రత గురించి విద్యార్థు లకు అవగాహన కల్పించడం ఎంతో అవసరమని చెప్పారు. యువతలో రహదారి భద్రతా చైతన్యాన్ని పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి పి. సుధాకర్ ఎన్ఎస్ఎస్ లక్ష్యాలను వివరించి, సమాజసేవలో రహదారి భద్రతకు ఉన్న ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో రహదారి భద్రతా నియమాలపై ప్రత్యేక ప్రదర్శనలు, పోస్టర్లు, వీడియోలు ప్రదర్శించారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని రహదారి భద్రతా నియమాలపై వివిధ ప్రశ్నలు అడిగి మరింత అవగాహన పొందారు. కార్యక్రమం చివర్లో విద్యార్థులు రహదారి నియమాలను పాటించేందుకు ప్రతిజ్ఞ చేసి, రహదారి భద్రతలో తాము బాధ్యత వహించేందుకు సిద్ధమని తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

పక్కా గృహాలను త్వరితగతిన పూర్తి చేయాలి

ప్రజాశక్తి-కలికిరి



గృహాలను పరిశీలిస్తున్న ఎంపిడిఒ

ప్రభుత్వం మంజూరు చేసినటువంటి పక్కా గృహాలను త్వరితగతన పూర్తి చేయాలని ఎంపిడిఒ భాను మూర్తిరావు తెలి పారు. శనివారం స్థానిక మండల కేంద్రంలోని సిఎల్ఆర్‌సి బిల్డింగ్ పక్కన ఉన్న కాలనీలో హౌసింగ్ ఎఇ చంద్రశేఖర్‌రెడ్డితో పాటు నిర్మాణంలో ఉన్న పక్కాగృ హాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్కాగృ హాలను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచిం చారు. విద్యుత్, నీరు, రోడ్లు వంటి మౌలిక వసతులకు లోటు లేకుండా చూస్తా మని వేగవంతంగా నిర్మాణాన్ని పూర్తి చేయడానికి లబ్ధిదారులు సహకరిం చాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గృహనిర్మాణశాఖ ఎఇ చంద్రశేఖర్ రెడ్డి, నీటిపారుదల శాఖ ఎఇ, వేణుగోపాల్ రెడ్డి తదితర సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.

పేద విద్యార్థినికి చేయూత

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

బిటెక్ చదువుతున్న ఓ నిరుపేద విద్యార్థినికి స్ఫూర్తి ఫౌండేషన్ చేయూత నిచ్చింది. పట్టణానికి చెందిన రేష్మ అనే విద్యార్థిని పలమనేరు మదర్‌థెరీసా ఇంజినీరింగ్ కళాశాలలో బిటెక్ సిఎస్‌సి మొదటి సంవత్సరం చదువుతూ ఫీజు చెల్లించలేని స్థితిలో ఉందని తెలుసుకున్న స్ఫూర్తి ఫౌండేషన్ వారు స్పందించారు. రేష్మకు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా చేతుల మీదుగా రూ.75 వేల చెక్కు, స్మార్ట్ ఫోన్‌ను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద విద్యార్థిని గుర్తించిన స్ఫూర్తి ఫౌండేషన్ వారు ఫీజు కట్టడం చాలా అభినందనీయమని అన్నారు. ఫౌండేషన్ ఫౌండర్ శ్రీవ్యాల్, తేజశ్వినికి ధన్యవాదాలు తెలియజేస్తూ మరింత మందికి సహాయం చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మరుపూరి హేమశేఖర్, అక్షరయజ్ఞం అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ స్వాతి, కో-ఆర్డినేటర్ చక్రపాణి, విద్యార్థి తల్లితండ్రులు పాల్గొన్నారు.

నైతిక విలువలు ఆరోగ్యకరమైన సమాజానికి పునాది

ప్రజాశక్తి- రాయచోటి

నైతిక విలువలు ఆరోగ్యకరమైన, అభివృద్ధి చెందుతున్న సమాజానికి పునాదిగా పని చేస్తాయని మానవత ఉమ్మడి కడప జిల్లాల ఉపాధ్యక్షులు బ్రహ్మానంద రెడ్డి, మానవత అధ్యక్షులు గాండ్లపెంట ఖాదర్ బాషా అన్నారు. శనివారం పట్టణంలోని కొత్తపేట రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మానవతా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నైతిక విలువలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉత్తమమైన విద్యార్థులకు ప్రశంసా పత్రా లతో పాటు నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ చక్కని క్రమశిక్షణ పట్టుదలతో విద్యను అభ్యసిస్తే ఉన్నతమైన లక్ష్యాలను సాధించవచ్చన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చదువు పట్ల ఆసక్తి చూపాలని సూచించారు. కార్యక్రమంలో మానవతా సెక్రెటరీ అంకం జయచంద్రరెడ్డి, గౌరవ సలహాదారులు వెంకటరమణ, కన్వీనర్ వెంకట్రామిరెడ్డి, డైరెక్టర్లు రామచంద్రారెడ్డి, సుదర్శన్ రెడ్డి, మాజీ అధ్య క్షులు గుడ్లూరు వెంకటేశు, బి ఎ నాగయ్య, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



మృతుడి భార్యకు బీమా చెక్కును అందిస్తున్న బ్యాంక్ మేనేజర్ మనోహర్

బీమా చెక్కు అందజేత

ప్రజాశక్తి-వీరబల్లి

మండలంలోని డి.రాచపల్లి పంచాయతీ పెద్ద మాదిగపల్లెకు చెందిన కుమారకాల్వ గంగులయ్య ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం క్రింద రూ.436 కట్టిన పాలసీదారుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. అతని భార్య కుమార కాల్వ అనిత బీమాకి దరఖాస్తు చేసుకోవడంతో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ కె.మనోహర్ శుక్రవారం అనితకు రూ.2 లక్షల చెక్కును అందించారు. బ్యాంకు మేనేజర్ మనోహర్ కృషితో బీమా సొమ్ము రూ.2లక్షలు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూపే కార్డు తీసుకున్న ప్రతి ఒక్కరికి ప్రమాద బీమా రెండు లక్షల రూపాయలు ఉంటాయని తెలియజేశారు. బ్యాంకులో 18 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాలు ఉన్న ఖాతాదారులు అందరూ తప్పనిసరిగా ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకం కింద సంవత్సరానికి రూ.436 ప్రీమియం చెల్లిస్తే సహజ మరణానికి రెండు లక్షల బీమా, 18 సంవత్సరముల నుంచి 70 సంవత్సరాల లోపు ఉన్న ఖాతాదారు లందరూ ప్రధానమంత్రి సురక్ష పథకం కింద సంవత్సరానికి రూ.20 ప్రీమియం చెల్లిసే ప్రమాద బీమా రెండు లక్షల రూపాయలు వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది శశికుమార్, నవీన్ రాజు, మణి పాల్గొన్నారు.

వీధి దీపాలు ఏర్పాటు

ప్రజాశక్తి-పుల్లపేట



వీధి దీపాలకు మరమ్మతులు చేస్తున్న సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి

మండల కేంద్రంలోని పుల్లంపేట గ్రామపంచాయతీలో స్థానిక సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో శనివారం విద్యుత్ ఎల్ఇడి దీపాల మం మ్మతులు, నూతన విద్యుత్ ఎల్ఇడి దీపాలను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ంలో పారిశుధ్యంలో కానీ, విద్యుత్ దీపాల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. పంచాయతీలో ఎవరైనా సమస్యలు తమ దృష్టికి తీసుకుని వస్తే తక్షణమే వాటిని పరిష్కరిస్తానని తెలిపారు. వర్షా కాలం కావడంతో రాత్రి వేళల్లో విష పురుగులు సంచరించే ప్రమాదం ఉండ టంతో విద్యుత్ దీపాలకు మరమ్మతులు చేయించినట్లు తెలిపారు. పంచాయతీని మండలంలో ప్రథమ స్థానంలో నిలపడమే తమ ధ్యేయమని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇఒపిఆర్‌డి పెంచలయ్య, లైన్‌మేన్, పంచా యతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయంలో మతిస్థిమితం లేని వ్యక్తి హల్‌చల్

ప్రజాశక్తి-నందలూరు

మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ అరవపల్లి గ్రామంలోని ముత్తుమారమ్మ గుడిలో మతిస్థిమితం లేని వ్యక్తి హల్ చల్ చేస్తూ భక్తులను భయభ్రాంతులకు గురి చేసిన సంఘటన శనివారం ఉదయం చోటు చేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు అతనిని అదుపులోకి తీసుకొని రైల్వే ఆర్‌పిఎఫ్‌లకు అప్పగించారు.

క్రైం కార్నర్



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి కొండయ్యనాయుడు

గుడి కూల్చివేతకు..

జెలిటిన్ స్టిక్స్ సరఫరా చేసిన ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి-ములకలచెరువు

ములకలచెరువు సమీంలోని కనుగొండలో ఉన్న అభయాంజ నేయస్వామి ఆలయం కూల్చి వేతకు జెలిటిన్ స్టిక్స్ సరఫరా చేసిన ఇద్దరిని శనివారం పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టుకు సంభందించి మదనపల్లె డిఎస్‌పి కొండయ్య నాయుడు, సిఐ రాజారమేష్, ఎస్ఐ గాయత్రి మీడియాకు తెలిపిన వివరాల మేరకు..ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు ఆదేశాలతో ఈ నెల 14న మొలకలచెరువులో అభయాంజనేయస్వామి ఆలయాన్ని పెకలించిన ఆరుగురిని ఇదివరకే అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ కేసులో గుడి కూల్చివేతకు నాలుగు జెలిటిన్ స్టిక్స్ సరఫరా చేసిన సత్యసాయి జిల్లా తనకల్లు మండలం, టి.సదుంకు చెందిన వెంకటనారాయణ, షేక్ ఈదుల్లాలు గతంలో అక్కడ ఆగిపోయిన ఓ క్వారీలో తెచ్చిన నాలుగు జెలిటిన్ స్టిక్స్‌లో రెండు ములకలచెరువు వద్ద కనుగొండలో గుడి కూల్చి వేతకు ఉపయో గించారని తెలిపారు. అభయాంజనే యస్వామి ఆలయాన్ని తమ ఆధీనంలోకి తీసుకొని ప్రభుత్వం అందించే రూ.10వేలను దక్కించుకోవాలనే ఉద్దేశంతో చెన్నకేశవస్వామి గుడి పూజారిగా ఉన్న హరినాథ్‌యాదవ్ కుట్ర చేశాడని తెలిపారు.ఆలయానికి వచ్చే డబ్బుల కోసం అభయాంజనేయస్వామి ఆలయ పూజారి విద్యాసాగర్‌కు, మరోగుడి పూజారిచ హరినాథ్‌కు మధ్య వివాదం తలెత్తినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే హరినాథ్ ఆలయాన్ని ధ్వంసం చేయించాడని పేర్కొన్నారు. ఆయలం కూల్చడం వెనుక ఇతర మతస్తుల ప్రమేయం లేదని డిఎస్‌పి తేల్చి చెప్పారు.

ఫ్లైఓవర్ నుంచి పడి కార్మికుడికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఫ్లై ఓవర్ నిర్మాణం పనులు చేస్తున్న ఓ కార్మికుడు 25 అడుగులపై నుంచి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. తోటి కార్మికుల కథనం మేరకు..ఛత్తీస్ గడ్ కు చెందిన కార్మికుడు రవి కురబలకోట మండలం, అంగల్లు వద్ద నిర్మిత మౌతున్న ఫ్లైఓవర్ బ్రిడ్జ్ పనులు చేస్తున్నాడని తెలిపారు. శనివారం ఫ్లైఓవర్‌కు సైడు రేకులు అమర్చుతున్న క్రమంలో ప్రమాద వశాత్తు కాలుజారి 25 అడుగుల కిందకు పడ్డారని చెప్పారు. ఈ ప్రమాదంలో కార్మికుని కాళ్ళు, చేతులు, నడుము విరిగి తీవ్రంగా గాయపడినట్లు తెలపారు. సహచరులు గుర్తించి బాధితుడిని మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతి రుయాకు రెఫర్ చేసినట్లు తెలిపారు.ఈ కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ముదివేడు ఎస్ఐ దిలీప్‌కుమార్ తెలిపారు.

బైక్‌లో నుంచి పడి మహిళకు..

స్పీడు బ్రేకర్ వద్ద బైకు అదుపు తప్పి పడి ఓ మహిళ తీవ్రంగా గాయపడింది. మదనపల్లె పట్టణం, నీరుగట్టువారిపల్లె, సాయిరాం వీధికి చెందిన రవి భార్య చౌడమ్మ(38) కుటుంబీకులతో కలిసి బి. కొత్తకోటకు వెళ్ళింది. తిరిగి తమ్ముని బైకులో స్వగ్రామానికి వస్తుండగా, కాండ్లమడుగు క్రాస్, స్పీడ్ బ్రేకర్ వద్ద బైకు అదుపుతప్పడం తో కింద పడి తీవ్రంగా గాయపడింది. బాధితురాలని 108లో మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు.